ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.23.01.2026 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళలోని తిరువనంతపురంలో అభివృద్ధి ప్రాజెక్టులతో పాటు పలు కొత్త రైలు సర్వీసులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.
2. ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలు, జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు ఉద్యోగులకు - కేంద్ర ప్రభుత్వం - వేతన సవరణను ఆమోదించింది.
3. వసంత పంచమి పర్వదినం సందర్భంగా రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.
4. ఈరోజు జకార్తాలో జరిగే ఇండోనేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్స్ లో భారత షట్లర్లు పివి సింధు, లక్ష్య సేన్ ఆడుతారు.

---------------------------------

**PM- KERALA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు కేరళలోని తిరువనంతపురంలో పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, కొత్త రైలు సర్వీసులను జెండా ఊపి ప్రారంభించారు. పీఎం స్వనిధి క్రెడిట్ కార్డును ప్రారంభించి, లక్ష మంది లబ్ధిదారులకు పీఎం స్వనిధి రుణాలను పంపిణీ చేశారు. మూడు అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైళ్లు, ఒక ప్యాసింజర్ రైలుతో సహా నాలుగు కొత్త రైలు సర్వీసులను కూడా ప్రారంభించారు. సీఎస్ఐఆర్-ఎన్ఐఐఎస్టీ ఇన్నోవేషన్, టెక్నాలజీ, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ హబ్‌కు శంకుస్థాపన చేశారు. శ్రీ చిత్ర తిరునల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ మెడికల్ సైన్సెస్ అండ్ టెక్నాలజీలో అత్యాధునిక రేడియోసర్జరీ కేంద్రానికి శంకుస్థాపన చేసి, కొత్త పూజప్పుర హెడ్ పోస్ట్ ఆఫీస్‌ను ప్రారంభించారు.

అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ ప్రధానమంత్రి.. 'వికసిత్ భారత్' లక్ష్యం దిశగా యావత్ దేశం కృషి చేస్తోందని, 'వికసిత భారత్'లో నగరాలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. గత 11 సంవత్సరాలుగా కేంద్ర ప్రభుత్వం - పట్టణ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతోందని ఆయన తెలిపారు.

**BYTE – PM**

**NSD**

**-------------------------**

**GOVT-WAGE REVISION**

ప్రభుత్వ రంగ సాధారణ బీమా కంపెనీలు, జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంకు ఉద్యోగులకు - కేంద్ర ప్రభుత్వం - వేతన సవరణను ఆమోదించింది. భారతీయ రిజర్వ్ బ్యాంక్, నాబార్డ్ లో పదవీ విరమణ చేసిన ఉద్యోగుల పెన్షన్ సవరణకు కూడా ఆమోదం లభించింది. దీని ద్వారా సుమారు 46 వేల 322 మంది ఉద్యోగులు, 23 వేల 570 మంది పెన్షనర్లు, 23 వేల 260 మంది కుటుంబ పెన్షనర్లు లబ్ధి పొందుతారని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ వేతన సవరణ 2022 ఆగస్టు 1వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

**NSD**

**-------------------------**

**VP- ODISHA VISIT**

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈ రోజు ఒడిశాలో పర్యటిస్తున్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని 'పరాక్రమ్ దివస్' వేడుకల్లో పాల్గొంటారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మస్థలమైన జానకీనాథ్ భవన్‌ను సందర్శిస్తారు. కటక్‌లో కొత్తగా నిర్మించిన జిల్లా సాంస్కృతిక భవనాన్ని ప్రారంభిస్తారు.

**NSD**

**-------------------------**

**PM - TN VISIT**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈరోజు తమిళనాడులోని మధురాంతకంలో NDA కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులతో సమావేశమవుతారు.ఈ సమావేశానికి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. జిల్లా వ్యాప్తంగా డ్రోన్లు, బెలూన్లను ఎగురవేయడంపై నిషేధం విధించారు. రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు AIDMK ప్రధాన కార్యదర్శి పళనిస్వామి, మాజీ కేంద్ర మంత్రులు డాక్టర్ అన్బుమణి రామదాస్, జి.కె. వాసన్, ఏఎంఎంకే నాయకుడు టిటివి దినకరన్, ఐజేకే నాయకుడు పచ్చముత్తు, మాజీ ఎంపీ ఎ.సి. షణ్ముగం తదితరులు ఈ సమావేశంలో పాల్గొంటారు.

**NSD**

-------------------------

**REV PREZ VP PM NETAJI BOSE**

ఈరోజు పరాక్రమ దివస్‌గా జరుపుకునే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. స్వాతంత్ర్యం కోసం నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన పిలుపు లక్షలాది మంది భారతీయులలో ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఐక్యత, జాతీయవాద స్ఫూర్తిని మేల్కొలిపిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమ పోస్ట్‌లో పేర్కొన్నారు.

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ మాట్లాడుతూ.. నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిర్భయ నాయకత్వం, అజేయ స్ఫూర్తి, భారతదేశ స్వాతంత్ర్యం పట్ల ఆయనకున్న అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తాయని అన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ.. ఈ రోజున దేశ ప్రజలు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అజేయమైన ధైర్యం, సంకల్పం, దేశానికి ఆయన చేసిన అసమానమైన సేవను స్మరించుకుంటారని అన్నారు.

**NSD**

-------------------------

**BASANT PANCHAMI**

ఈరోజు దేశంలోని వివిధ ప్రాంతాలలో వసంత పంచమి, సరస్వతీ పూజ పండుగలను భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు జ్ఞానానికి అధిదేవత అయిన సరస్వతీ దేవిని పూజిస్తారు. ఈ పండుగ వసంత రుతువు రాకను కూడా సూచిస్తుంది.

**NSD**

**-------------------------**

**PREZ VP PM VASANT PANCHAMI**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వసంత పంచమి పర్వదినం సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రజల జీవితాల్లో ఆనందాన్ని, శ్రేయస్సును తీసుకురావాలని సామాజిక మాధ్యమ పోస్ట్‌లో రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారు.

ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్, సరస్వతీ దేవి అందరికీ జ్ఞానం, సామరస్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సందేశంలో జ్ఞానం, కళలకు అధిదేవత అయిన సరస్వతీ దేవి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు.

**NSD**

**-------------------------**

**VAISHNAW - DAVOS**

భారత్ విశ్వసనీయ భాగస్వామిగా, శక్తివంతమైన ప్రజాస్వామ్యంగా, సమ్మిళిత వృద్ధిపై దృష్టి సారించిన దేశంగా పురోగమిస్తోందని - ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖల మంత్రి - అశ్విని వైష్ణవ్ అన్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా మాట్లాడుతూ... భారతదేశాన్ని కలిసి పని చేస్తూ సంపద –సృష్టించగల, నూతన సాంకేతికతలను అభివృద్ధి చేయగల దేశంగా ప్రపంచం విశ్వసిస్తుందని వైష్ణవ్ చెప్పారు. వచ్చే నెలలో న్యూఢిల్లీలో జరగనున్న AI ఇంపాక్ట్ సమ్మిట్ గురించి వివరిస్తూ వైష్ణవ్...

సాంకేతికతను అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ఈ సదస్సు లక్ష్యాలలో ఒకటి అని అన్నారు. AIకి గొప్ప సామర్థ్యాలు ఉన్నాయని, అయితే కొంత హాని కూడా ఉందని, ఈ హానిని నియంత్రించగలిగేలా సరైన రక్షణలు ఉండాలని ఆయన చెప్పారు.

**BYTE- ASHWINI VAISHNAW**

**NSD**

**-------------------------**

**BADMINTON-INDONESIA MASTERS**

ఈరోజు జకార్తాలో జరిగే ఇండోనేషియా మాస్టర్స్ బ్యాడ్మింటన్ క్వార్టర్ ఫైనల్స్ లో భారత షట్లర్లు పివి సింధు, లక్ష్య సేన్ ఆడుతారు. మహిళల సింగిల్స్ లో పివి సింధు చైనాకు చెందిన చెన్ యుఫీతో తలపడుతారు. పురుషుల సింగిల్‌స్‌లో లక్ష్య సేన్ థాయిలాండ్‌కు చెందిన - పనిట్చాఫోన్ తో తలపడుతారు. అంతకుముందు, సింధు డెన్మార్క్‌కు చెందిన లైన్ హోజ్‌మార్క్ ను 21-19, 21-18 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నరు. లక్ష్య సేన్ హాంకాంగ్‌కు చెందిన జాసన్ గుణవాన్‌ను 21-10, 21-11 తేడాతో ఓడించి క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు.

**NSD**

**-------------------------**

**CRICKET-WPL**

వడోదరలోని BCA స్టేడియంలో నిన్న జరిగిన మహిళల ప్రీమియర్ లీగ్ మ్యాచ్‌లో గుజరాత్ జెయింట్స్ జట్టు - UP వారియర్స్ ను 45 పరుగుల తేడాతో ఓడించింది. గుజరాత్ జెయింట్స్ నిర్దేశించిన 154 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో UP వారియర్స్ జట్టు కేవలం 17.3 ఓవర్లలో 108 పరుగులకే ఆలౌటైంది. ముందుగా బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లకు 153 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్ తరఫున 3 వికెట్లు తీసిన రాజేశ్వరి గైక్వాడ్ ను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపిక చేశారు.

**NSD**

**-------------------------**

**NEELAM DP-I 23.02.2025**

**PM- KERALA (EARLY)**

Prime Minister Narendra Modi today launched various developmental projects and flagged off new train services in Thiruvananthapuram, Kerala. Mr. Modi launched the PM SVANidhi Credit Card and disbursed PM SVANidhi loans to one lakh beneficiaries. Mr. Modi also flagged off four new train services, including three Amrit Bharat Express trains and one passenger train. In addition, he laid the foundation stone for a CSIR-NIIST Innovation, Technology and Entrepreneurship Hub. Besides these, he laid the foundation stone for a state-of-the-art Radiosurgery Centre at the Sree Chitra Tirunal Institute for Medical Sciences and Technology in the city and inaugurated the new Poojappura Head Post Office.

Addressing a gathering in Thiruvananthapuram, PM Modi said, the entire nation is working cohesively towards the aim of 'Viksit Bharat' and that cities have big role to play in 'Viksit Bharat'. He added, the central government have been investing a lot on urban infrastructure since the last 11 years. <><>

**BYTE - PM**

**SANYUKTA/PTI/1157**

**SHUKLA MP-I 23.02.2025**

**BASANT PANCHAMI**

The festival of Basant Panchami and Saraswati Puja are being celebrated in different parts of the country today with religious fervor and traditional gaiety. People especially students worship the goddess of wisdom and knowledge Saraswati on this occasion.

The festival also marks the arrival of spring - a time to celebrate new beginnings and the beauty of nature.

**NET/0550**

**SHUKLA MP-I**

**23.01.2026**

**PREZ VP PM VASANT PANCHAMI**

President Droupadi Murmu, Vice President C.P Radhakrishnan and Prime Minister Narendra Modi have extended their greetings to all fellow countrymen on the auspicious occasion of Basant Panchami. In a social media post, President Murmu said on this day, the people also worship Maa Saraswati, the goddess of knowledge and wisdom. The President also wished that the festival brings happiness and prosperity into the lives of all countrymen.

Vice President C.P Radhakrishnan wished that Maa Saraswati blesses everyone with wisdom, creativity, and harmony, and inspire us to pursue knowledge with humility and purpose.

Prime Minister Narendra Modi said that the sacred festival of Basant Panchami is dedicated to the beauty and divinity of nature. He wished that the blessings of Maa Saraswati, the Goddess of knowledge and arts, is bestowed upon everyone. Mr Modi also wished that with her grace, every life always remains illuminated by wisdom, discernment, and intelligence.

**<><>BHANU/0810**

**SHUKLA MP-I**
**23.01.2026**
**REV PREZ VP PM NETAJI BOSE**

President Droupadi Murmu, Vice President C.P Radhakrishnan and Prime Minister Narendra Modi today paid tribute to Netaji Subhas Chandra Bose on his birth anniversary which is commerated as Parakram Diwas. In a social media post, President Murmu said Netaji Subhash Chandra Bose's call for independence awakened courage, self-confidence, unity and the spirit of nationalism among millions of Indians. The President added that through the Azad Hind Fauj, he gave decisive leadership to India’s freedom movement and carried it to global stage. President Murmu also said that his legacy continues to inspire every Indian.

Vice President C.P Radhakrishnan said that the fearless leadership, indomitable spirit, and unwavering commitment of Netaji Subhash Chandra Bose to India’s freedom embody the true essence of Parakram. The Vice President added that he will continue to inspire generations to uphold the ideals of courage, sacrifice, and national unity.

Meanwhile, Prime Minister Narendra Modi said that on this day, the

countrymen recall the indomitable courage, resolve and unparalleled contribution of Netaji Subhash Chandra Bose to the nation. Mr Modi added that he epitomised fearless leadership and unwavering patriotism and his ideals continue to inspire generations to build a strong country. In a series of social media posts, Mr Modi highlighted various initiatives undertaken in honour of Netaji Subhash Chandra Bose across the country. The Prime Minister highlighted how the placing of the grand statue of Netaji next to the India Gate in the heart of the national capital stands as an example to shed colonial mindset and reverence to Netaji Subhas Chandra Bose. He added that at the Red Fort, the Kranti Mandir museum has substantial historical material relating to Netaji Bose and the INA, including the cap worn by Netaji Bose. The Prime Minister said that this reflects the government's efforts to preserve and deepen knowledge of his historical contribution.

Mr Modi recalled the 75th anniversary of the establishment of the Azad Hind Government at the Red Fort in 2018. He also recalled that in the same year three prominent islands were also renamed, including Ross Island, which became Netaji Subhas Chandra Bose Dweep. The Prime Minister further underlined that in Srivijayapuram at the Andaman and Nicobar Islands, the Tricolour was unfurled to mark the 75th anniversary of Netaji unfurling the Tricolour there. He also recalled his Netaji Bhawan in Kolkata in 2021, from where Netaji began his great escape.

Mr Modi also highlighted that on 23rd January 2009, the e-Gram Vishwagram Yojana was launched in Gujarat which was a pioneering scheme aimed at transforming state's IT landscape.

**<><>BHANU/0747**

**SHUKLA :: AARTI MP-I 23.01.2026**

**PM - TN VISIT**

Prime Minister Narendra Modi will address a public meeting along with the leaders of NDA alliance partners at Madhuranthagam near Chennai in Tamil Nadu today. More from our correspondent:

**VOICE CAST- JOY**

***Elaborate grand arrangements have been made with colourful flags of all the alliance parties around the venue of the***

***event. Flying of drones and balloons have been banned around the district. The arterial GST Road will be closed for heavy vehicle traffic from morning 7 to evening 7. Senior BJP leader and election in Charge of Tamilnadu Piyush Goyal has been in the city making preparations for the event and meeting the leaders. State Opposition leader and General Secretary of the AIADMK Edappadi Palanisamy, former Union Ministers Dr.Anbumani Ramadoss, G.K.Vaasan, AMMK leader TTV Dhinakaran, IJK leader Pachamuthu, former MP A.C.Shanmugam and others will be present at this meeting.This is the first political public event laying the foundation for Assembly election which will be announced soon. The Prime Minister will arrive at Chennai from Thiruvananthapuram around 2.15 pm today.Later he will reach the venue by helicopter. Five lakh people are expected to attend the meeting today. Joy/Chennai."***

**JOY, CHENNAI, MAIL, 0724**

**NEELAM :: AARTI DP-I 23.01.2026**

**VP- ODISHA VISIT**

Vice-President CP Radhakrishnan arrived in Bhubaneswar this morning on a one-day visit to Odisha to commemorate 'Parakram Divas', marking the birth anniversary of Netaji Subhash Chandra Bose. Odisha Governor Dr Hari Babu Kambampati, Chief Minister Mohan Charan Majhi and other dignitaries received the Vice President at the Biju Patnaik International Airport on his maiden visit to the state. The Vice-President is scheduled to visit the Jankinath Bhawan in Cuttack, the birthplace of Netaji Subhash Chandra Bose, to mark the 129th birth anniversary of the great freedom fighter. He will also inaugurate the newly constructed District Cultural Building near the Netaji Birthplace Museum Complex in Cuttack. Multi-layer security arrangements have been put in place for the visit of the Vice-President.

**PRAKASH DASH, BHUBANESWAR, MAIL, 1056**

**NEELAM DP-I**

**23.01.2026**

**GOVT-WAGE REVISION**

Central Government has approved the wage revision for Public Sector General Insurance companies (PSGICs) and the National Bank for Agriculture and Rural Development (NABARD). The pension revision for retirees of Reserve Bank of India (RBI) and NABARD has also been approved. The Finance Ministry today said that with these measures, a total of approximately 46 thousand 322 employees, 23 thousand 570 pensioners and 23 thousand 260 family pensioners will benefit. The decision is aimed at providing meaningful relief by helping beneficiaries better manage the rising cost of living while maintaining a dignified standard of living after retirement.

The Ministry further informed that the wage revision for employees of PSGICs will be effective from 1st of August 2022. The overall increase in the wage bill will be 12.41 per cent, including a 14 per cent hike in existing basic pay and dearness allowance. For NABARD and RBI employees, the revision in pay and allowances will be effective from 1st of November 2022. The Ministry added that the revision amounts to around 20 per cent for all Group A, B, and C employees of NABARD, while the pension for RBI retirees will be enhanced by 10 per cent on basic pension plus dearness relief.

**<><>PALLAVI/1136 HRS**

**SHUKLA** **MP-II**
**23.01.2026**
**CRICKET-WPL**

In the Women's Premier League cricket, Gujarat Giants defeated UP Warriorz by 45 runs in a league-stage match at the BCA Stadium in Vadodara last night. Chasing the target of 154 runs set by Gujarat Giants, UP Warriorz were bowled out for 108 runs in just 17.3 overs. Earlier, put into bat, Gujarat Giants scored 153 runs for eight wickets in the stipulated 20 overs. Sophie Devine scored 50 for Gujarat Giants while Phoebe Litchfield contributed 32 for UP Warriorz. Rajeshwari Gayakwad picked up 3 wickets for Gujarat Giants. She was adjudged player of the match.

**CB/RUPESH/NET/0435**

**NEELAM DP-II 23.02.2025**

**BADMINTON-INDONESIA MASTERS**

In Badminton, top Indian shuttlers PV Sindhu and Lakshya Sen will compete in the quarterfinals of the Indonesia Masters in Jakarta today. In women's singles, P V Sindhu will take on China's Chen Yufei while in men's singles, Lakshya Sen will be up against Panitchaphon Teeraratsakul of Thailand. Earlier, Sindhu progressed to the quarterfinals defeating Denmark’s Line Hojmark Kjaersfeldt 21-19, 21-18. Lakshya Sen advanced to the quarterfinals defeating Hong Kong's Jason Gunawan 21-10, 21-11.

<><>

**SANYUKTA/NET/1146**